## జిల్లా వార్తలు

# ఇతడో 'డ్రగ్' మిలియనీయర్

జిల్లాలో నకిలీ మందుల అమ్మకాలు జోరందుకున్నాయి. నకిలీ మందులను అరికట్టాల్సిన ఔషధ నియంత్రణ అధికారులు సమర్థంగా పనిచేయక మూడు నెలలకొకసారి వచ్చే లక్షలాది రూపాయలు లంచంపై దృష్టి పెట్టడంతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే డూప్లికేట్ మందుల విక్రయం యథేచ్ఛగా సాగుతోంది. ఏడాదికి 50 లక్షల రూపాయల మేర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ లంచాల రూపంలో ఆర్జిస్తున్నారు. దీంతో షాపుల వాళ్ల ధైర్యంగా అనుకరణ, కాలం చెల్లిన మందుల్ని అమ్ముతున్నారు. ఔషధ నియంత్రణాధికారి సక్రమంగా పనిచేయక పోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొనిందనాలి. నకిలీ మందుల అమ్మకం అరికట్టడం కోసం జిల్లా కేంద్రంలో ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్, అరడజను మంది సిబ్బంది,

### ప్రజలు జబ్బుల పాలు

గూడూరులో మరో ఇన్‌స్పెక్టర్ వున్నారు. అయితే వీరు మందు షాపుల వారి వద్ద నెలసరి మామూళ్ల తీసుకొని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో సుమారు 1800 మందుల షాపులున్నాయి. ప్రతి మూడు నెలలకు షాపును, వ్యాపారాన్ని బట్టి 450 నుంచి వెయ్యి రూపాయల వరకు మామూళ్ల ఇస్తారు. దీంతో ఔషధ నియంత్రణ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నెల్లూరు నగరంలో కొన్ని మెడికల్ షాపుల్లో కాలం చెల్లిన మందుల్ని విక్రయిస్తున్నారు. తయారైన తేది, చెల్లుబడి తేదీలను కనిపించకుండా చేయడం ద్వారా అమాయకులకు వీటిని అంటగడుతున్నారు. నగరంలోని కొన్ని హోల్‌సేల్ మెడికల్ షాపుల వారు జిల్లాలో రీటైల్ మెడికల్ షాపుల వారికి యథేచ్ఛగా అనుకరణ మందుల్ని సరఫరా చేస్తున్నారు. వీటిని రీటైల్ షాపుల వారు ప్రజలకు అంటగడుతున్నారు. చివరకు ప్రభుత్వ ఆస్పత్రులకు సైతం అనుకరణ మందులు సరఫరా

తొరవ 7వ పేజీలో

# జడ్పీ పదవిపై కంభం కన్ను

ఉదయగిరి జడ్పీటీసి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచిన చెంచలబాబుయాదవ్ ఐదేళ్లగా జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొనసాగుతుండగా ఆ పదవికాంతను అనుభవించాలనే విరహం తెలుగుదేశం శ్రేణుల్లో బలంగా వేళ్లూనుకొని వుంది. దీనికిగాను చెంచలబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న ఉదయగిరినే తమ కార్యస్థానంగా మలచుకోవాలని తెలుగుదేశం పార్టీలో చర్చలు సాగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవమున్న కంభం విజయరామిరెడ్డిని ఈ పదవికి అభ్యర్థిగా నిలబెట్టే యోచన చేస్తున్నారని కూడా వారు చెబుతున్నారు. వివిధ సమీకరణలను పరిగణనలోకి తీసుకొంటే ప్రస్తుత ఛేర్మన్ చెంచలబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న ఉదయగిరి జడ్పీటీసి స్థానం కంభం విజయరామిరెడ్డికి సురక్షిత స్థానం కాగలదని తెలుగుదేశం పార్టీ వారు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రక్రియను రొటేషన్ పద్ధతిలో నిర్వహించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకొన్న నేపథ్యంలో ప్రస్తుతమున్న స్థానాల తీరు మారటం ఖాయం. ఈ నియోజక వర్గ పరిధిలో వున్న మర్రిపాడులో గత ఎన్నికల్లో జడ్పీటీసి స్థానం ఓసి జనరల్, మండలాధ్యక్ష పదవి ఓసి మహిళకు కేటాయించగా ఈసారి ఆ పదవులు బిసి లేదా ఎస్సీలకు రిజర్వ్ అయ్యే అవకాశం వుంది. ఉదయగిరి జడ్పీటీసి బిసిలకు, మండలాధ్యక్ష పదవి ఓసిలకు కేటాయించగా ఈసారి అటుది ఇటు అయ్యే అవకాశం వుంది. జిల్లా తెలుగుదేశం నాయకుడు వైటి నాయుడు దుత్తలూరు జడ్పీటీసి నుంచి ఓసి అభ్యర్థిగా, మండలాధ్యక్షురాలు ఓసి మహిళ కొనసాగుతుండగా ఆ స్థానాలు బిసి లేదా ఎస్సీలు రిజర్వు కావచ్చుంటున్నారు. వింజమూరు జడ్పీటీసి ప్రస్తుతమున్న బిసి మండలాధ్యక్షులుగా ఓసి మహిళ మారే అవకాశం వుంది. వరికుంటపాడు, సీతారాంపురంలో బిసి మహిళ మండలాధ్యక్ష పదవికి, ఓసి జనరల్ జడ్పీటీసి స్థానాలకు రిజర్వు కాగా అవి కూడా ఇతర కులాల వారికి ఇవ్వక తప్పని పరిస్థితి వుంది. ఈ నేపథ్యంలో దేశం వైపు నుంచి ఉదయగిరి జడ్పీటీసి అభ్యర్థిత్వానికి తద్వారా ఛేర్మన్ పదవికి కంభం విజయరామిరెడ్డి పేరు ప్రచారంలో వుంది. కాంగ్రెస్ నుంచి మాజీ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు మల్లు రవీంద్రరెడ్డి, అన్నపూర్ణ కృష్ణారెడ్డి తదితరులు ప్రస్తుతానికి రేసులో వున్నారు. ఇవికాకుండా మరికొన్ని పేర్లు తెరపై కొచ్చే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ వ్యూహాత్మకంగా మైనార్టీ, బిసి, ఎస్సీ వర్గాల వారిని కంభంపై పోటీకి నిల్పినా ఆశ్చర్యం లేదంటున్నారు.

### బుచ్చిలో కరెంటు కష్టాలు!

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో కరెంటు కష్టాలు మొదలయ్యాయి. వేళాపాళా లేకుండా విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తుండడంతో ప్రజలు ఉక్కపోతకు గురై

తొరవ 8వ పేజీలో

# బుచ్చి తెలుగు బొచ్చె ఖాళీ

బుచ్చిరెడ్డిపాళెం తెలుగుదేశం పార్టీ చుక్కాని లేని నావలా అనాథగా మిగిలింది. ఒకప్పుడు ఎంతో వైభవంగా, కళకళలాడిన తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం అధికారం లేకపోవడంతో ఎవరూ పార్టీ పగ్గాలు చేపట్టేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఒకప్పుడు బుచ్చిరెడ్డిపాళెం అంటే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. అలాంటి కంచుకోటను బ్రద్దలుకొట్టి మండలంలో తెలుగుదేశానికి బీజం వేశాడు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి. తొమ్మిదేళ్ల ఒంటి చేత్తో మండల తెలుగుదేశాన్ని నడిపి జిల్లా నాయకుల నుంచి రాష్ట్ర నాయకుల వరకు సెభాష్ అనిపించుకొన్నాడాయన. ఎర్రంరెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో బుచ్చి దేశానికి కష్టాలు మొదలై నేడు మండల దేశం కన్వీనర్‌ని ఎన్నుకో

### తీసుకోను ముందుకొచ్చేవారేరి?

లేని దయనీయ స్థితిలో వుండటం కార్యకర్తలకు మింగుడు పడటం లేదు. ఎర్రంరెడ్డి తర్వాత పార్టీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ టంగుటూరు మల్లికార్జునరెడ్డి సిమెంట్ రోడ్లు, మంచినీటి ఏర్పాట్లు చేసుకొనే సరికి కాలం గడిచిపోయింది. ఆయన పార్టీ పరంగా ఫెయిల్ అయ్యారనవచ్చు. ఎందుకంటే నాయకులకు గాని, కార్యకర్తలకు గాను దగ్గరకు తీసే ఓపిక, అంత తీరికా ఆయనకు లేవు. దీనికితోడు పంచాయతీ తరపున వచ్చే పనులను కాంగ్రెస్ వారికి మెజార్టీ వంతు ఇవ్వడంతో అప్పటి వరకు ఆయన వెనుక వున్న ఓసి, బిసి, ఎస్సీ వర్గాల ప్రజలు, కార్యకర్తలు పార్టీకి దూరం అయ్యారు. పుణ్యకాలం కాస్త పూర్తి అయిపోవడంతో ఇటీవల కన్వీనర్ పోస్టుకు రాజీనామా చేసేశారు. అంతవరకు బాగానే వుంది. ఆయన తర్వాత కన్వీనర్ ఎవరు? అన్న ప్రశ్నతో బుచ్చి దేశం నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. మండల స్థాయిలో దేశం తరపున పూర్తి స్థాయి నాయకుడంటే పది పైసలు ఆశిం

తొరవ 8వ పేజీలో




కీ॥శే॥ బోగొల్లు నారాయణరెడ్డి గారు

నిర్యాణం: 23.4.1995 11వ వర్ధంతి: 23.4.2006

సంస్మరణ

మా తండ్రి

బోగొల్లు నారాయణరెడ్డి గారి

పదకొండవ వర్ధంతి సందర్భంగా

వారి పవిత్ర ఆత్మకు

శాంతి చేకూరాలని ఆశిస్తూ...

భార్య: బోగొల్లు పిచ్చమ్మ

కుమారులు - కోడళ్లు:

బి.మోహన్‌రెడ్డి - నిర్మలమోహన్

Architect, Engineer

డాక్టర్ బి. ప్రభాకర రెడ్డి - డా॥ సరోజని

మనుమలు: బి.ఉదీప్ - అనిత

బి.సందీప్

Mohan Architects (P) Ltd., Chennai.

## వైఎస్

మొదటి పేజీ తరువాయి

స్తున్న రాద్ధాంతమా? కేసులు వస్తే నష్టం ఎవ రికి? ఎల్లంపల్లి టెండర్ల విషయంలో తప్పు జరిగింది అన్నది వాస్తవం. ఆ తప్పు ఎవరి వల్లనైనా జరిగి వుండవచ్చు; అందులో కాంట్రాక్టర్లకు చేసిన మేలు అంటూ ఏదీ వుండి వుండక పోవచ్చు. కానీ సాంకేతి కంగా చూస్తే, టెండర్లు పిలిచిన తర్వాత అంచనా వ్యయాన్ని మార్చడం తప్పు; కాం ట్రాక్టు నిర్ణయం జరిగిపోయిన తర్వాత అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఇవ్వడం ఇంకా పెద్ద తప్పు. కోర్టు పరిశీలనకు వెళ్తే ఈ రెండు అంశాలలో ప్రభుత్వం దోషిగా నిల బడక తప్పదు. ఏ న్యాయస్థానం కూడా తన వద్దకు వచ్చిన కేసులను రాజకీయ దృష్టితో పరిశీలించదు. చట్టం పరిధిలో సక్రమంగా వుందా లేదా అని మాత్రమే చూస్తుంది. ఆ పరిశీలన చేస్తే ఎల్లంపల్లిలో చాలా లొసుగులు బయట పడతాయి. అందువల్లనే తమ మీద కేసులు పెట్టడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల తెలుగు దేశం పార్టీ ఎంతో సంతోషపడుతున్నది. ఎల్లంపల్లి ఆరోపణలపై విచారణ కోరుతూ వచ్చారు వారింతకాలం. అందుకు ముఖ్య మంత్రి ఎంతమాత్రం సమ్మతించలేదు. న్యాయ విచారణ జరిగితే ఏ టెండరు, ఏ కాంట్రాక్టు పని కూడా ముందుకు నడ వదు. ఇప్పుడు ఈ క్రిమినల్ కేసు ద్వారా తనకు తెలియకుండా తానే న్యాయ పరిశీ లనకు అనుమతించింది.

తెలుగుదేశం శాసనసభ్యులు టెం డర్ పత్రాలను ఫోర్జరీ చేశారన్నది ప్రభుత్వ అభియోగం. అయితే అవి అసలువా, నకి లీవా అన్నది తేల్చాలి అంటే, మొత్తం ఫైళ్ల కోర్టు ముందు పెట్టక తప్పదు. ఫైళ్ల కోర్టుకు ఇచ్చినప్పుడు విషయం ఫోర్జరీ వరకు మాత్రమే ఆగదు; తప్పు ఒప్పులు కూడా బయటకు వస్తాయి. దానివల్ల నష్టపోయేది ప్రభుత్వమే తప్ప, తెలుగుదేశం పార్టీ కాదు.

పత్రికల మీద కూడా తరచు విరు చుక పడుతున్నాడు ముఖ్యమంత్రి. ప్రజా స్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర, ప్రాధా న్యత అర్థం చేసుకుంటే ఆయనీ పొరపాటు పని చేయడు. వెయ్యి తుపాకుల కంటే నాలుగు పత్రికలు ప్రమాదకరమైనవని ప్రపంచ నియంతగా ఎదిగిన నెపోలియన్ వంటి వాడే ప్రకటించాడు. ప్రజలకు, ప్రభు త్వానికి వారధి పత్రికలు మాత్రమే. ప్రజల మద్దతు లేకుండా, ఎందరు ఎమ్మెల్యేలున్నా ఏ ప్రభుత్వమూ నిలవలేదు. ప్రజాభిప్రా యం తిరగబడిన నాడు పేకమేడ వలె కూలి పోతుంది. ప్రజాభిప్రాయం రూపు దిద్దుకునేది పత్రికా వార్తల ఆధారంగా మాత్రమే. అందువల్ల పత్రికలతో శత్రుత్వం ఏ ప్రభుత్వ నేతకూ క్షేమం కాదు. పత్రిక లలో కొన్ని కావాలని తప్పులను మాత్రమే ఎత్తి చూపుతున్న మాట నిజమే. అంత మాత్రాన వాటిని రాజకీయ పరమైన శత్రుత్వ భావనలతో చూడడం ఆత్మహత్యా సాదృశ్యం అవుతుంది.

రాష్ట్రంలో ఈ రోజు రాజశేఖరరెడ్డికి అపారమైన ప్రజాబలం వుంది. ఆయన ప్రారంభించిన ప్రజోపప్రయోగకర పథ కాల వల్ల సమకూడిన బలం అది. ఆయన తలపెట్టిన నీటి పారుదల ప్రాజెక్టులలో సగం పూర్తి చేయగలిగినా, రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఆయన విగ్రహాలు పెట్టి ఆరాధిస్తారు ప్రజలు. చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి పోతుంది. ఉ చిత కరెంటు పథకం ఆయనకు రైతుల మదిలో పదిలంగా స్థానం కల్పిస్తున్నది. కరడు కట్టిన తెలుగుదేశం వాదులు కూడా ఈ ప్రస్తావన వచ్చేసరికి వైఎస్‌కు చేతులెత్తి దండం పెడుతున్నారు. ప్రజలలో ఇటువంటి ప్రశస్తమైన స్థాయిని, యశస్సును ఆర్జించు కొంటున్న ముఖ్యమంత్రి రాజకీయ అసహ నంతో అదే ప్రజలలో తన ప్రతిష్ట పాడు చేసుకోవడం శోచనీయం. తన సహనమే తనకు శ్రీరామ రక్ష అన్న నిజం అర్థం చేసుకోగలిగితే ఆయన పది కాలాల పాటు జనం మనసులలో నిలిచి పోతాడు.

## మిలియనీర్

5వ పేజీ తరువాయి

అవుతున్నా కన్నడి చేసేవారే కరువయ్యారు. కొన్ని రోజుల్లో కాలం చెల్లుతుందనగా ప్రభుత్వ డ్రగ్‌స్టోర్స్‌కు ఈ మందులు చేరు కొంటున్నాయి. ఆస్పత్రికి చేరుకునేలోపు మందుల కాలం పూర్తయి గుంటల్లో పూడ్చి పెడుతున్నా ఇదేమని అడిగేవారు లేకుండా పోయారు. దీంతో లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అయ్యి పేద వర్గాల వారికి ఉచిత మందులు అందకుండా పోతున్నాయి. కాలం చెల్లిన అనేకరకాల మందులను ఉపయోగించిన రోగులకు వ్యాధి నయంకాక పోగా కొత్త రోగాలు పుట్టుకొస్తున్నాయి. అయినా నకిలీ మం దులు అమ్మే వారిపై కేసులు నమోదు చేస్తున్న దాఖలాలు లేవు. జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారమై స్పందించాల్సి వుంది.


**జమీన్ రైతు**
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 1.
ఫోన్: 2327354



## హరితాంధ్ర నిర్మాతకు స్వాగతం! సుస్వాగతం!!





శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి
శాసనసభ్యులు, సర్వేపల్లి

రైతుల అభ్యున్నతికి అనునిత్యం పాటుపడుతున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు నేడు ప్రజాపథం కార్యక్రమంలో ముత్తుకూరుకు విచ్చేస్తున్న సందర్భంగా

ఇవే మా స్వాగతాంజలి!



మెట్టా చంద్రశేఖర్‌రెడ్డి
మండల పరిషత్ అధ్యక్షులు, ముత్తుకూరు మండలం



## అభివృద్ధి ప్రదాతకు స్వాగతం! సుస్వాగతం!!





శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి
శాసనసభ్యులు, సర్వేపల్లి

రైతుబాంధవుడు, అపరభగీరథుడు, హరితాంధ్రప్రదేశ్ సాధకుడు

గౌ॥ డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు

నేడు ప్రజాపథం కార్యక్రమంలో ముత్తుకూరుకు విచ్చేస్తున్న సందర్భంగా

వారికి మా హృదయ పూర్వక స్వాగతాంజలి!



**KRISHNA PATNAM, PORT COMPANY LTD.**

PROJECT OFFICE : Sri Krishna Avenue, Plot No:66, 1st Line Muttukur Road, Nellore - 524 003. A.P. India. Tel&Fax : +91-(0861) 2324428

CORPORATE OFFICE : NATCO HOUSE, Road. No:2, Banjara Hills, Hyderabad - 500 033. India. Ph: +91-40-23546563, Fax : +91-40-23548243



# కృష్ణపట్నం ప్రగతి ప్రదాతకు సుస్వాగతం

రాష్ట్ర చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా పరిపాలిస్తూ

కృష్ణపట్నంకు పారిశ్రామిక వెలుగునిచ్చేందుకు వస్తున్న

ప్రగతి సూర్యుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి

## డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారికి

## స్వాగతం - సుస్వాగతం

**బహిరంగ సభ**

తేది 20-4-2006 ఉదయం 10-00 గం॥లకు

ముత్తుకూరు మండల కార్యాలయం వెనుక మైదానంలో

వేలాదిగా ప్రజలు విచ్చేసి మన ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి

మరియు సర్వేపల్లి శాసనసభ్యులు శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి గార్లు పాల్గొనే ప్రజాపథం

రైతు చైతన్య యాత్రలను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.



**సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు అభిమానులు**